క్లుప్తంగా

టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి వినతి

టెక్కలి: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో టెక్కలిలో కల్యాణ మండపం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కోరాడ రామ్‌ప్రసాద్ కోరారు. ఈ మేరకు గురువారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును విజయవాడలో క్యాంపు కార్యాలయంలో కలిశారు. టెక్కలితో పాటు పరిసర ప్రాంతాల్లో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అవసరమైన ఈ కల్యాణ మండపం నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. టెక్కలిలో బీసీ భవన్ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని విన్నవించారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ దువ్వాడ



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గంలో పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించారు.

జనాభా పెరుగుదలతో అనర్థాలు



పోస్టర్ ప్రెజెంటేషన్ చేస్తున్న టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

టెక్కలి: జనాభా పెరుగుదల వల్ల సమాజంతో పాటు ప్రకృతి విపత్తుల అనర్థాలు చోటు చేసుకుంటాయని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ అన్నారు. శుక్రవారం కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ పోస్టర్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, అర్థశాస్త్ర అధ్యాపకుడు ఎ.రామారావు, అధ్యాపకులు వి.ల్యూక్‌పాల్, శ్రీనివాసరావు, మల్లేశ్వర్రావు, కసవయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యక్తిగత రుణాలతో ఆర్థికాభివృద్ధి



ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు

ఇచ్ఛాపురం రూరల్: స్వయంశక్తి సంఘ సభ్యులు వ్యక్తిగత రుణాలతో ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని సెర్ప్ ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. శుక్రవారం బొడ్డబాళీ గ్రామంలో స్వయంసహాయక బృందాలతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్ ప్రాధాన్యత కార్యక్రమాలైన మహిళా రైతు సంఘాల ఏర్పాటు, పీఎంఎఫ్‌ఎంఈ, పీఎంఈజీపీ, ముద్ర, నారీశక్తి పథకాలను వివరించారు.

సబ్సిడీపై పశుగ్రాస విత్తనాల పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా నిమ్మాడ రైతు సేవా కేంద్రంలో శుక్రవారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరివరప్రసాద్ చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై పసుగ్రాశు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ ఏడీ మంద లోకనాథం, కురుడు పశు వైద్యాధికారి లఖినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులను గుర్తించండి



మాట్లాడుతున్న అధికారులు

కంచిలి: కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎం.వి.కె.ఎస్.రవి సిబ్బందికి సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలంలో ఇప్పటి వరకు 230 మంది కౌలు రైతుల గుర్తింపునగాను 42 మందిని గుర్తించినట్లు వ్యవసాయాధికారి బి.ధనుంజయ తెలిపారు. మిగిలిన వారి వివరాలు కూడా సేకరించాలన్నారు. సమావేశంలో వీఆర్వోలు, వీఏఏలు పాల్గొన్నారు.

సాగునీటి వృథాకు అడ్డుకట్ట





ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా రైతులే శ్రమదానం చేసి నీరు వృథాగా పోకుండా అరికట్టారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చేరువవుతున్న వంశధార నీటిని సద్వినియోగం చేసుకున్నారు. పలాస మండలం శాశనాం గ్రామం వద్దకు వచ్చిన ప్రవాహం మున్సిపాలిటీలో పరిధిలోని జగన్నాథ సాగరంలో చేరుతున్న తరుణంలో మదుము వద్ద వరదగెడ్డలోకి అధిక శాతం నీరు వృథాగా పోతోంది. స్థానిక రైతులు కలిసికట్టుగా శ్రమించి ఇసుక మూటలు వేసి నీటి వృథాను అరికట్టారు. – కాశీబుగ్గ

జగన్నాథుడికి విశేష పూజలు



కవిటి: వామనావతారంలో జగన్నాథుడు



సోంపేట: త్రివిక్రమ అవతారంలో జగన్నాథస్వామి

కవిటి: మండలంలోని కవిటి బెహరావీధిలో వెలసిన జగన్నాథస్వామికి రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు వామనావతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

సోంపేట: పట్టణంలో జగన్నాథ స్వామి శుక్రవారం త్రివిక్రమ అవతారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. సోంపేట పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మృతుని కుటుంబానికి జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: మండలంలోని జె.నారాయణపురం గ్రామానికి చెందిన కాళ్ల అప్పన్న(64) నెలరోజుల క్రితం మృతిచెందారు. మృతుని భార్య ముత్యాలమ్మకు కిడ్నీలో రాళ్లు ఏర్పడటంతో ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్స చేశారు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్‌పర్సన్, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా విజయ బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. బాధితులు స్థానిక ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు అత్తమామలు. పరామర్శలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, దుర్గాసి ధర్మారావు, లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జుడుమెట్ట రైతులకు న్యాయం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

పలాస: పలాస మండలం రామకృష్ణాపురం వద్ద ఉజ్జుడు మెట్ట రైతులకు న్యాయం చేయాలని రైతు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. ఆ ప్రాంతంలోని భూములను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ సర్వే నంబరు 143లో సుమారు 18 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందన్నారు. అక్కడ భూమి కలిగిన నీలావతి గ్రామానికి చెందిన సొర్ర లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వామపక్ష ప్రజా సంఘల నాయకులు శ్రీను, సుందరమ్మ, చాపర వేణుగోపాల్, మద్దిల రామారావు, వంకల మాధవరావు, ఎస్.గణపతి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



మండపల్లిలో సిబ్బంది, స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

ఇచ్ఛాపురం రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, ఎంఈఓ కురమాన అప్పారావు, ఉపాధి ఏపీఓ పి.శ్రీనివాసరావు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలో 'ఫ్రైడే–డ్రైడే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీపై పశుగ్రాస విత్తనాలు



అవగాహన కల్పిస్తున్న అధికారులు

టెక్కలి: రాయితీపై పశుగ్రాస విత్తనాలు అందజేస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ ఏడీ రఘునాథరావు తెలిపారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం టెక్కలి మండలం హరిపురంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 శాతం రాయితీతో 5 కిలోల విత్తనాలను రూ.115కే అందజేస్తున్నట్లు చెప్పారు. 30 నుంచి 40 సెంట్లు స్థలంలో పశుగ్రాస విత్తనాలతో సాగు చేయవచ్చునని ఏడీ తెలిపారు. అనంతరం సర్పంచ్ సంపతిరావు లక్ష్మి చేతుల మీదుగా పలువురు రైతులకు పశు గ్రాస విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, పశు వైద్య సిబ్బంది ఎం.పూర్ణ చంద్రరావు, వరలక్ష్మి, గిరిబాబు, యోగేంద్ర, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు



సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు రూరల్ : విధి నిర్వహణలో చేసిన సేవలతోనే సరైన గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. డోకులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఎం.రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రభావతి దంపతులకు అదే పాఠశాలలో శుక్రవారం సన్మానం చేశారు. హెచ్‌ఎం వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి, సచివాలయ మండల కన్వీనర్ వడ్డి కరుణాకర్, మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, గంగాధర సేవా సంఘం, స్నేహ కళామండలి, జనసేన సంఘం, సైనిక్ సేవాదళ్, మత్స్యకార, మన ఊరు మన బడి గ్రామ సంఘాలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



పౌష్టికాహారం కిట్లు అందజేస్తున్న సర్పంచ్ ధనలక్ష్మీ

ఇచ్ఛాపురం రూరల్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సర్పంచ్ దుక్క ధనలక్ష్మీ అన్నారు. శుక్రవారం కొఠారీ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులు, లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.

'విజిలెన్స్ విచారణ చేపట్టాలి'

కంచిలి: కంచిలి పి.ఎ.సి.ఎస్. పరిధిలో 20 టన్నుల యూరియా పక్కదారి పట్టించిన పాత్రధారులపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని మండల తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కంచిలిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పీఏసీఎస్ అవినీతిమయమైందన్నారు. పూర్తిగా విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. సమావేశంలో టీడీపీ నేతలు మాదిన రామారావు, తమరాల శోభన్‌బాబు, బంగారు కురయ్య, టి.వి.రమణ, పైల పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

ఎంఈఓల తీరుపై మండిపాటు

వజ్రపుకొత్తూరు రూరల్: మండల విద్యాశాఖాధికారుల తీరు పట్ల ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయ సంఘాలు నాయకులు దున్న తులసీరావు, కె.వెంకటరావు మండిపడ్డారు. వజ్రపుకొత్తూరులో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యాబోధన చేయాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించుకోవడం సరికాదన్నారు. ఎంఈఓలు పాఠశాల పర్యవేక్షణకు వచ్చే సమయంలో పాధ్యాయులు తమ వెంటే ఉండాలని ఆదేశిస్తున్నారని, దీంతో విలువైన బోధన సమయాన్ని వృథా చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. పాఠశాల పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను విధులకు దూరం చేయడం తగదన్నారు.

గొనామరి గెడ్డ పరిశీలన

కవిటి: బీల ప్రాంతంలోని కవిటి, జగతి, బెజ్జిపుట్టుగ, బొరివంక పంచాయతీ రైతులందరికీ ప్రయోజనకరమైన గొనామరి గెడ్డకు సంబంధించిన ప్రాథమిక అంచనాలు సిద్ధంచేయాలని ఇచ్ఛాపురం క్లస్టర్ ఏపీడీ సీహెచ్ శ్రీనివాసరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే అశోక్ ఆదేశాల మేరకు బొరివంక, జగతి, కవిటి, ఇద్దివానిపాలెం పంచాయతీల్లోని గొనామరి గెడ్డ పరివాహక ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. రూ.80లక్షల వరకు ఉపాధిహామీ పథకం ద్వారా అభివృద్ధి పనుల నిర్వహించేందుకు అవకాశం ఉందని స్థానిక సిబ్బంది నివేదించారు. కవిటి ఏపీఓ టి.మోహనరావు, టీఏలు శ్యామసుందరావు, నీలాంబర్, దివ్య పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్షణ



మాట్లాడుతున్న టెక్కలి ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు

టెక్కలి: హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని టెక్కలి ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు అన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అనే అంశం పై శుక్రవారం టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది రూపాయల విలువైన ద్విచక్ర వాహనాలు నడుపుతూ చిన్నపాటి హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రాణాలు పోయే పరిస్థితులు దాపురిస్తున్నాయని, ఫలితంగా కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగులుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, సీనియర్ న్యాయవాదులు పి.సాయిరాజు, పి.ఆనంద్ పి.మధుబాబు, కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఏఎస్‌ఐ టి.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

టెక్కలి/సంతబొమ్మాళి/: టెక్కలి ఆదిఆంధ్రావీధిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో నిర్వహణ పనుల నేపథ్యంలో పాత జాతీయ రహదారి, అయ్యప్పనగర్, భవానీనగర్, భీంపురం, మేఘవరం, బొరిగిపేట తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ జి.శంకరరావు పేర్కొన్నారు.

సోంపేట: సోంపేట 33/11 కె.వి. సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనుల నేపథ్యంలో సోంపేట, బెంకిలి, జింకిభద్ర, పలాసపురం, ఇస్కలపాలెం, రుషికుడ్డ పంచాయతీల పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ జి.ప్రసాదరావు తెలిపారు.

సంతబొమ్మాళి: నౌపడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఏఈ ఎం.శివకుమార్ తెలిపారు.

కంచిలి: మండలంలోని 11 కె.వి.విద్యుత్ సబ్‌స్టేషన్లలో నిర్వహణ నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ ప్రసాద్ తెలిపారు.

ఇచ్ఛాపురం: రత్తకన్న, ఏఎస్‌పేట, పురుషోత్తపురం, లొద్దపుట్టి, మండపల్లి గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కె.గోవిందరావు ద్వారా తెలిపారు.

కాశీబుగ్గ: పలాస మండలం శాసనం, మొగలిపాడు, కేటీ రోడ్డు, అన్నపూర్ణ ఆశ్రమం వీధి, కంచర వీధి, పెద్దవీధి శ్రీనివాస్‌నగర్, ఉదయపురం, సీతారాంనగర్, వాసుదేవపేట తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామని ఈఈ ప్రసాద్ తెలిపారు.

రాయితీపై కందిపప్పు, బియ్యం



రాయితీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్

ఇచ్ఛాపురం : ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయితీపై అందజేస్తున్న బియ్యం, కందిపప్పును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కోరారు. శుక్రవారం దినవారిబజారు ఎదురుగా ఉన్న మున్సిపల్ కాంప్లెక్సు వద్ద రాయితీపై బియ్యం, కందిపప్పు పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి దాసరి రాజు, తహసీల్దార్ ఎం.బి. అప్పారావు, డీటీ శ్రీహరి, సీఎస్‌డీటీ సంతోష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, టీడీపీ నాయకులు కొండా శంకర్, కాళ్ల ధర్మారావు, కృష్ణయ్య, కౌన్సిలర్లు కె.దిలీప్, పి.తవిటయ్య, ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెసరపాడుకు చేరువగా వంశధార నీరు



సర్‌ప్లస్ నీరు దేశబట్టిలోకి పోకుండా కాశీబుగ్గ జగన్నాథసాగరానికి పంపిస్తున్న వంశధార అధికారులు

పలాస : వంశధార అధికారులు చేపట్టిన ముందస్తు చర్యలతో శుక్రవారం నాటికి కాశీబుగ్గ జగన్నాథసాగరం చెరువు నిండి పెసరపాడు చెరువులోకి ఎడమ కాలువ నీరు చేరింది. ఈ నెల 1న గొట్టాబ్యారేజీ వద్ద ఎడమ కాలువకు 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పలాస మండలం మోదుగులపుట్టి వద్దకు గత వారం రోజుల క్రితం 400 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తూ వచ్చింది. ఆ నీరు పలాస మండలంలోని అనేక చెరువులను నింపుతూ గోపాలపురం, మహదేవిపురం గ్రామాలకు కూడా దేశబట్టి ద్వారా నీరు విడుదలైంది. ఆయా గ్రామాల్లో కూడా చెరువులను నింపడంతో సర్‌ప్లస్ నీరు సముద్రంలోకి వృథాగా పోకూడదని పలాస జాతీయ రోడ్డు సమీపంలోని సీతమ్మతల్లి ఆలయం వద్ద తాత్కాలికంగా సిమెంటు బస్తాలతో అడ్డుకట్ట వేసి ఆ నీటిని కాశీబుగ్గ జగన్నాథసాగరానికి పంపించారు. ఈ పనులను వంశధార ఈఈ శేఖర్‌బాబు, పలాస ఎ.ఇ రాజశేఖర్ శుక్రవారం పరిశీలించారు.

విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



సొండిపూడిలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సోంపేట: మండలంలోని బేసిరామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అన్నపూర్ణ మహంతి, సుఖంతి మహాపాత్రో ట్రిపుల్ ఐటీకి ఎంపికకావడంతో వారిని హెచ్‌ఎం చంద్రశేఖర్ పట్నాయక్ శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా, సోంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన డి.జగన్, పి.కుసుమ, కె.చార్మి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ తెలిపారు.

కాశీబుగ్గ: ట్రిపుల్ ఐటీకి ఎంపికైన మందస మండలం సొండిపూడి పాఠశాల విద్యార్థులు బి.కావ్య, వై.రోజాలను హెచ్‌ఎం బి.సుందర్‌సాల్మన్, ఉపాధ్యాయులు ఎస్.అప్పారావు, ఎన్.కరుణాకర్, ఎస్.నారాయణరావు, పి.చంద్రశేఖర్, కె.వెంకటరమణ, ఎస్.విజయ్, ఆర్.చంటిబాబు, వై.తులసీదాస్, బి.జోత్స్న అభినందించారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఏఐవైఎఫ్ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్ సొంతం చేసుకోవచ్చని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్రసమితి(ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్ అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఇచ్ఛాపురం పట్టణంలో శుక్రవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఒడిశా సరిహద్దు కావడంతో గుట్కా, ఖైనీ, పాన్‌మసాలా లభ్యత ఎక్కువగా ఉంటోందని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వాసు, కె.శ్రీనివాసరావు, నాయకులు సిద్దార్థ రామ్‌కుమార్, కిషోర్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సాయం



నగదు అందిస్తున్న దాతలు

వజ్రపుకొత్తూరు: మండలంలోని సైనూరు పంచాయతీ పొల్లాడ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారని హెచ్‌ఎం సీహెచ్.అప్పారావు తెలిపారు. కంప్యూటర్ ప్రింటర్‌ను కొనుగోలు చేసేందుకు దాతలంతా కలిసి రూ.15500లను ప్రధానోపాధ్యాయుడు అప్పారావుకు శుక్రవారం అందించారు. కార్యక్రమంలో డాక్టర్ కొన్న లక్ష్మణరావు, ఉపాధ్యాయులు కె.చిన్నారావు పి.హరికృష్ణ, సర్పంచ్ ఎ.గోవిందరావు, పి.శ్రీనివాసరావు, ఎ.సుభాస్, ఆర్మీజవాన్లు, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.